సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

నాణ్యమైన విద్యనందించాలి

- రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విభిన్న కార్యక్రమాలు
- కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, మే 15: ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్‌లో విభిన్న అంశాల్లో ఐదు రోజుల శిక్షణ ఇస్తుండగా, గురువారం ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులపై బోధనాపరమైన బాధ్యతలే కాకుండా, విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉన్నాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్య మెలకువలు నేర్చుకొని పాఠాలు బోధించాలన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోనూ ప్రభుత్వ విద్యార్థుల కోసం విభిన్న కార్యక్రమాలు కొనసాగిస్తూ.. మరిన్ని కొత్త సేవలను ఆవిష్కరిస్తామని తెలిపారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న నేరాలు, రక్షణ చర్యల గురించి అవగాహన కలిగిఉండి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. నిత్యం విద్యార్థులను గమనిస్తూ.. వారు చెడుదోవ పట్టకుండా చూడాలన్నారు. ఇక్కడ డీఈవో జనార్దన్‌రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, నాగేశ్వరరావు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

కలెక్టరేట్ ఆడిటోరియంలో వలస కార్మికుల పిల్లలు, ఉపాధ్యాయులు, యజమానులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన చేస్తున్నామన్నారు. ఎంపిక చేసిన 16 పాఠశాలల్లో సుమారు 500మంది విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా గత ఫిబ్రవరి మొదటివారం నుంచి పాఠాలు చెబుతున్నట్లు తెలిపారు. ఇటుకబట్టీల యజమానుల సహకారంతో వీరికి రవాణా సదుపాయం, యూనిఫామ్ అందించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించి అవసరమైన వ్యాక్సిన్ ఇప్పించామన్నారు. ఇక్కడ కొద్దికాలంలోనే వారు చక్కటి విద్యనభ్యసించారని, పూర్తిస్థాయిలో చదువు కొనసాగిస్తే భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు. అనంతరం యజమానులకు సర్టిఫికెట్ అందజేసి, ఉపాధ్యాయులను సన్మానించారు. వలస కార్మికుల పాఠశాల పిల్లల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. ఇక్కడ డీఈవో జనార్దన్‌రావు, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్‌రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, గంగాధర ఎంఈవో ఏనుగు ప్రభాకర్‌రావు, ఇటుకబట్టీల యజమానుల సంఘం అధ్యక్షులు హరిచంద్రప్రసాద్ పాల్గొన్నారు. అనంత రం వలస కార్మికుల పిల్లలను జింకల పార్కు, ఉజ్వల పార్క్ సందర్శనకు తీసుకెళ్లారు.

తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

హుజూరాబాద్ టౌన్, మే 15: మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించామని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ పేర్కొన్నారు. గురువారం సబ్ డివిజన్ పరిధిలో నంబర్‌ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మాట్లాడారు. డివిజన్‌లోని హుజూరాబాద్‌లో 32, జమ్మికుంటలో 19, వీణవంకలో 13, సైదాపూర్‌లో 3, కేశవపట్నంలో 5, ఇల్లంతకుంటలో 10 నంబర్ ప్లేట్‌లేని వాహనాలను పట్టుకున్నట్లు తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేసిన వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించామన్నారు. నంబర్ ప్లేట్‌లేని వాహనాల వారికి, మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే బాధ్యులు తల్లిదండ్రులు అవుతారని హెచ్చరించారు. ఇక్కడ సీఐలు టీ కరుణాకర్, వీ రవి, కిశోర్, పులి వెంకట్‌గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు యూనస్ అహ్మద్‌అలీ, తిరుపతి, శేఖర్‌రెడ్డి, రవి, రాజ్‌కుమార్, తిరుపతి ఉన్నారు.

విద్యుత్ తీగలు తెగిపడి బర్రె మృతి

శంకరపట్నం, మే 15: గద్దపాకలో హైటెన్షన్ విద్యుత్ తీగలు తెగి ఓ బర్రెపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో తనకు దాదాపు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు జక్కుల రాజు వాపోయాడు. అధికారులు తనకు నష్ట పరిహారం చెల్లించాలని కోరాడు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా 1) కర్ర అశోక్ రెడ్డి, S/o. రాంరెడ్డి, 2) బొజ్జం జ్యోతి, W/o. కె. సుధాకర్ రెడ్డి, 3) దొనపాటి దామోదర్ రెడ్డి, S/o. శ్రీనివాస్ రెడ్డి, ముగ్గిరి నివాసం కరీంనగర్ మరియు 4) గంగాడి శ్రీనివాస్ రెడ్డి, S/o. రాజిరెడ్డి, R/o. నర్సింగాపూర్, వీణవంక మం॥, కరీంనగర్ జిల్లా గార్లు కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో నేలమట్టం చేసిన ఇల్లు నెం. 2-10-971 విస్తీర్ణం 417.28 చ.గ.లు, నందు వేదవిహార్‌లో ఫ్లాట్స్ కన్‌స్ట్రక్షన్ చేయుటకు లోను నిమిత్తము "CANARA BANK" కరీంనగర్ గారిని సంప్రదించినారు. 1) కర్ర అశోక్ రెడ్డి గారి ప్లాటు నెం 2, 2nd ఫ్లోర్ నిర్మిత విస్తీర్ణం 2130 చ.అ. ఇతని అవిభాజ్యపు వాట 1/4 104.32 చ.గ.లు, 2) బొజ్జం జ్యోతి గారి ప్లాటు నెం 4, 4th ఫ్లోర్ నిర్మిత విస్తీర్ణం 2130 చ.అ. ఈమె అవిభాజ్యపు వాట 1/4 104.32 చ.గ.లు, 3) దొనపాటి దామోదర్ రెడ్డి గారి ప్లాటు నెం 1, ఫస్ట్ ఫ్లోర్ నిర్మిత విస్తీర్ణం 2130 చ.అ. ఇతని అవిభాజ్యపు వాట 1/4 104.32 చ.గ.లు, 4) గంగాడి శ్రీనివాస్ రెడ్డి గారి ప్లాటు నెం 3, 3rd ఫ్లోర్ నిర్మిత విస్తీర్ణం 2130 చ.అ. ఇతని అవిభాజ్యపు వాట 1/4 104.32 చ.గ.లు, లోగడ పై వారలు ఇట్టి ప్లాటును రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ నెం. 3632/2025 ద్వారా పొందినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 821/2002 గల దస్తావేజు పోయినదని పై వారలు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజుపై గాని పై ప్రాపర్టీపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో కెనరా బ్యాంక్, కరీంనగర్ బ్రాంచ్‌వారు ప్రోసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

IN THE COURT OF THE HON'BLE JUDGE, FAMILY COURT-CUM-ADDL. DIST COURT AT KARIMNAGAR
I.A.No. 708 of 2023
In
F.C.O.P.No. 54 OF 2021
Between:-
Gottam Himabindu @ Thumula Himabindu
...Petitioner/Respondent No.1
AND
Gottam Thirupathi and another
...Respondents/Petitioner/Res.No.2
To,
Gottam Thirupathi, S/o. Komuraiah, age: 36 years, occ: Private employee, R/o. H.No. 8-6-225/A, Kothirampoor, Near Manideep School, Karimnagar town.

Whereas the above-named petitioner/respondent No.1 have filed the above seta side divorce decree petition against you Under Order IX Rule 7 CPC R/w Section of 151 CPC. Notice was sent to you, but you have avoided receiving the same. The case is posted to 22.5.2025 at 10:30 A.M. fot your appearance. Therefore, you are hereby directed to appear before the above said court on the said date and time in person or throaty a pleader.

In default of your appearance, the mater will be heard determined in your absence.

// By Order of the Family Court, Karimnagar //
(As per the orders in IA No. 330 of 2025 dated: 02-05-2025)
Sd/- **Raju Nunavath,** Advocate
H.No. 8-1-553, Vinayakanagar, Kattarampur, Karimnagar. Cell: 95735 95959

IN THE COURT OF THE HON'BLE JUDGE, FAMILY COURT-CUM-ADDL. DIST COURT AT KARIMNAGAR
I.A.No. 707 of 2023
In
F.C.O.P.No. 54 OF 2021
Between:-
Gottam Himabindu @ Thumula Himabindu
...Petitioner/Respondent No.1
AND
Gottam Thirupathi and another
...Respondents/Petitioner/Res.No.2
To,
Gottam Thirupathi, S/o. Komuraiah, age: 36 years, occ: Private employee, R/o. H.No. 8-6-225/A, Kothirampoor, Near Manideep School, Karimnagar town.

Whereas the above-named petitioner/respondent No.1 have filed the above limitation petition against you U/s. 5 of Limitation Act. Notice was sent to you, but you have avoided receiving the same. The case is posted to 22.5.2025 at 10:30 A.M. fot your appearance. Therefore, you are hereby directed to appear before the above said court on the said date and time in person or throaty a pleader.

In default of your appearance, the mater will be heard determined in your absence.

// By Order of the Family Court, Karimnagar //
(As per the orders in IA No. 330 of 2025 dated: 02-05-2025)
Sd/- **Raju Nunavath,** Advocate
H.No. 8-1-553, Vinayakanagar, Kattarampur, Karimnagar. Cell: 95735 95959

క్రీడలతోనే ఫిజికల్ ఫిట్‌నెస్

- క్రీడా సాధనతో సెల్‌ఫోన్లకు దూరంగా విద్యార్థులు
- ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో సీపీ గౌస్ ఆలం
- 17 క్రీడాంశాల్లో శిక్షణలు
- కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

జ్యోతిప్రజ్వలన చేసి సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న సీపీ గౌస్ ఆలం

కొత్తపల్లి, మే 15: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని.. ఫిజికల్‌గా బాగున్నప్పుడే మెంటల్‌గా ఫిట్‌గా ఉంటారని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం పేర్కొన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించనున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను గురువారం రాత్రి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఈ సమ్మర్ క్యాంప్‌లు విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, వేసవిలో వారికి నచ్చిన క్రీడను నేర్చుకుంటూ ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. తమ హయాంలో ఇలాంటి సమ్మర్‌క్యాంప్‌లు లేవని, వేసవిలో గ్రామాలకు వెళ్లి బంధువులు, కుటుంబ సభ్యులతో సేద తీరే వారమన్నారు. పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చి వాకింగ్, ఇతరత్రా వ్యాయామం ద్వారా ఫిజికల్ ఫిట్‌నెస్‌పై దృష్టిసారించాలన్నారు. తమ హయాంలో సెల్‌ఫోన్లు లేవని, ఇప్పుడు రెండు మూడేండ్ల పిల్లలు సైతం ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక ధైర్యం రెట్టింపువుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏడ్లేండ్లుగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు రోజులో రెండు గంటలపాటు క్రీడలపై, స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారిస్తే భవిష్యత్ బాగుంటుందన్నారు. 17క్రీడాంశాల్లో ఇవ్వనున్న శిక్షణలకు ఇప్పటివరకు 1,700 మంది దరఖాస్తులు సమర్పించారని, వీరికోసం అనుభవజ్ఞులైన శిక్షకులను ఎంపిక చేశామన్నారు. శిక్షణ సమయంలో పిల్లలకు పోషకాహారంగా గుడ్డు, పాలు, అరటి పండ్లు అందిస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్ క్రీడల నిర్వహణలో ఎప్పుడు ముందుంటారని, ఆయన సహకారంతోనే ఈ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరపాలక సంస్థ తరుపున శిబిరాల నిర్వహణకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇక్కడ మాజీ మేయర్ వై సునీల్‌రావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పెటా సంఘాల నాయకులు, క్రీడా సంఘాల బాధ్యులు, తదితరులు ఉన్నారు.

హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

బైక్ ర్యాలీ సక్సెస్ చేయాలి

తెలంగాణచౌక్, మే 15: దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 17న నగరంలో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకులు పిలపునిచ్చారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవనంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి తెలంగాణ చౌక్, కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, టీయూసీఐ కార్యదర్శి జిందంప్రసాద్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, కార్మిక నాయకులు రాజేశం, మల్లయ్య పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె వాయిదా

తెలంగాణచౌక్, మే 15: కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 9 జాతీయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల20 తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వాయిదా వేసినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా జూలై 9న సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు తెలిపారు. సమ్మె నిర్వహించ తలపెట్టిన ఈ నెల 20న పని స్థలాల్లో కార్మికుల నిరసనలు చేపట్టాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

ముకరంపుర, మే 15: విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఏడీఈ రఘు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మల్కాపూర్, లక్ష్మీపూర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

కేకులు కోసి.. స్వీట్లు పంచి..

- ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి జన్మదిన వేడుకలు
- ఆలయాల్లో బీఆర్ఎస్ శ్రేణుల పూజలు

తిమ్మాపూర్: కేక్ కట్ చేస్తున్న దేవేందర్‌రెడ్డి, రావుల రమేశ్

మానకొండూర్: కేక్ కట్‌చేస్తున్న జీవీఆర్, శేఖర్‌గౌడ్

మానకొండూర్, మే15: మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి మాజీ చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు, మాజీ జడ్పీటీసీ, పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్‌వీ నియోజక కన్వీనర్ గుర్రం కిరణ్‌గౌడ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, శాతరాజు యాదగిరి, నెల్లి మురళి, పిట్టల మధు, రామంచ గోపాల్‌రెడ్డి, దండబోయిన శేఖర్, బొల్లం శ్రీనివాస్, రాజుయాదవ్, పురం అనిల్, నెల్లి శంకర్ పాల్గొన్నారు.

శంకరపట్నం, మే 15: మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకుడు గూళ్ల రమేశ్ హుజూరాబాద్ సాయిబాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీలు పొద్దుటూరి సంజీవరెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మోత్కూరి సమ్మయ్య, చౌడమల్ల వీరస్వామి, దాసారపు భద్రయ్య, పంజాల రాజయ్య, వెంకటేశం, నర్సింహారెడ్డి, చెరుకు వెంకటేశం, బొజ్జ కోటిలింగం, భూమ సంపత్, గజెల్లి హనుమంతు, కల్లూరి పోచయ్య, గుర్రం శ్రీకాంత్, గుర్రం శ్రీనివాస్, పార్థసారథి, మేకల కుమార్, బోడ సుధాకర్, శంకరయ్య, కృష్ణారెడ్డి, క్రాంతికుమార్, తదితరులు ఉన్నారు.

గన్నేరువరం, మే 15: మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు గుడెల్లి ఆంజనేయులు, న్యాత సుధాకర్, పుల్లెల లక్ష్మణ్, ప్రభాకర్ ఉన్నారు.

తిమ్మాపూర్, మే15: మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్‌లో పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. సంబురాలు జరుపుకొన్నారు. రసమయి ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని దేవేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఇక్కడ నాయకులు ఉల్లెంగుల ఏకానందం, మాతంగి లక్ష్మణ్, సంగుపట్ల మల్లేశం, రాధాకృష్ణ రావు, పొన్నం అనిల్‌గౌడ్, దేవేందర్, మాదన రాజేందర్, గడ్డి రమేశ్, ఎడ్ల బుచ్చిరెడ్డి, సుదగోని సదయ్య, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గన్నేరువరం: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శిక్షణ బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతుంది

సమావేశంలో మాట్లాడుతున్న సునీల్ అబ్రహం

హుజూరాబాద్ రూరల్, మే15: ఎన్‌సీసీ క్రాప్స్ శిక్షణ విద్యార్థులను బాధ్యతగల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని నిజామాబాద్ గ్రూప్ కమాండర్ కాల్నల్ సునీల్ అబ్రహం పేర్కొన్నారు. గురువారం మండలంలోని సింగాపూర్ కిట్స్ కళాశాలలో లెఫ్టినెంట్ కల్నల్ జయంత అధ్యక్షతన అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంప్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునిల్ అబ్రహం హాజరై, మాట్లాడారు. ఈ ట్రైనింగ్ క్యాంపులో క్యాడెట్లకు భారత సాయుధ దళాలలో ప్రవేశానికి కావాల్సినన శిక్షణ ఇస్తారని వివరించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు జాతీయ సమగ్రత, క్యారియర్ ఆపర్చునిటీస్‌లో శిక్షణ ఇస్తారని తెలిపారు. కిట్స్ ఎన్‌సీసీ మేజర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ, అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంప్‌లో 310 క్యాడెట్లు పాల్గొంటున్నారని, ఈ క్యాంపు ఈ నెల 25న ముగుస్తుందని పేర్కొన్నారు. కాగా, అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 16న మొదలై 25న ముగుస్తుందని చెప్పారు. ఈ క్యాంపులో వివిధ రాష్ట్రాల నుంచి క్యాడేట్లు పాల్గొంటారని దాదాపు 650 మంది పాల్గొంటారని వివరించారు. ఈ శిబిరాలకు కావాల్సిన ఏర్పాట్లను నైన్ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ అధికారులు మేజర్ సాగర్‌సింగ్, సుబేదార్ సూర్యప్రకాశ్, కిట్స్ యాజమాన్యం పర్యవేక్షిస్తున్నదని పేర్కొన్నారు. ఇక్కడ శిక్షణ క్యాడేట్లు, బెటాలియన్ ఎన్‌సీసీ అధికారులు ఉన్నారు.

సీపీఐ మహాసభను విజయవంతం చేయండి

శంకరపట్నం, మే 15: మండల కేంద్రంలో ఈ నెల 16న నిర్వహిస్తున్న సీపీఐ 5వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. మహా సభలకు నాయకులు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బొజ్జ సదానందం, గోదరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఒకరి బలవన్మరణం

కరీంనగర్ రూరల్: మే 15: మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో గొడవపడి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి గ్రామానికి చెందిన చట్టు కనుకరాజు(50) జీవనోపాధి కోసం కొన్నేండ్లపాటు గల్ఫ్ వెళ్తువచ్చేవాడు. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం చివరిసారిగా గల్ఫ్ నుంచి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. కొంత కాలంగా కనుకరాజు మద్యానికి బానిసయ్యాడు. రోజు తాగొచ్చి భార్యాపిల్లలతో గొడవపడేవాడు. బుధవారం సాయంత్రం ఆరు గంటలకు కూడా గొడవ పెట్టుకున్నాడు. రాత్రి ఎనిమిది గంటలకు మళ్లీ తాగొచ్చి గొడవపడి వెళ్లిపోతుండగా భార్య, కొడుకు ఆపి ఇంట్లో ఉంచాడు. తాగిన మైకంలో కనుకరాజు చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కనుకరాజు భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

ఇసుక అక్రమంగా తరలించొద్దు

గన్నేరువరం, మే15: ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తిమ్మాపూర్ సర్కిల్ సీఐ సదన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఇక్కడ ట్రెయినీ ఎస్ఐ అరుణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శిక్షణ తరగతుల పరిశీలన

కమాన్‌చౌరస్తా, మే 15: ఐదు రోజులుగా ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాల కొత్తపల్లిలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను వరంగల్ ప్రాంతీయ సంచాలకుడు సత్యనారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాశాఖపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ పాఠశాల విద్యను బలోపేతం చేయడంలో భాగంగానే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ తరగతులను కింది స్థాయి ఉపాధ్యాయుల వరకు చేర్చాల్సిన బాధ్యత జిల్లా స్థాయి రిసోర్స్ పర్సనల్‌పై ఉందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఆధునిక సాంకేతికత ఆధారంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని సూచించారు. ఇక్కడ డీఈవో జనార్దన్‌రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, ఆనందం, మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

కమాన్‌చౌరస్తా, మే 15: ప్రభుత్వం తక్షణమే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు కాంపాటి పృథ్వీ, అనిల్ సాయిబోలా డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అధ్యక్షత వహించగా, మాట్లాడారు. సంక్షేమ రంగంలో విద్యారంగంపై ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం మూలంగా ప్రైవేట్ విద్యా వ్యవస్థ యాజమాన్యాలు పెట్టుబడులతో ప్రభుత్వాలను శాసించే స్థాయికి ఎదిగాయన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తే విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు లోకిని రమేశ్, అంగిడి దేవేందర్, నెదురు అభిలాష్, బోరగల్ల జీవన్, కొలుపుల రాఘవేందర్, కీర్తి అరవింద్, మోడికే రాజు, అంగిడి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టరేట్, మే 15: జూన్ 7న జరుపుకోనున్న బక్రీద్ పండుగ ఏర్పాట్లపై నగర యంత్రాంగం ప్రత్యేక దృష్టిసార